అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 19 జూలై 2024 పేజీలు : 04





శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా జడ్జి జిశ్రీనివాస్, అనంతపురం రేంజ్ డిఐజి డా.షిమోషిలకు పూల మొక్కలు అందిస్తున్న ఎస్‌పి వి.రత్న

## పలువురు ప్రముఖులను కలుసుకున్న జిల్లా ఎస్‌పి

**పుట్టపర్తి, జులై 18, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా 3వ ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన వి.రత్న పలువురు ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌ను ఆయన ఛాంబర్‌లో గురువారం మధ్యాహ్నం కలుసుకొని పూలమొక్కను అందించారు. అలాగే అనంతపురంలోని జిల్లా జడ్జ్ జి.శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతపురం రేంజ్ డిఐజి డా.షిమోషిని ఎస్‌పి రత్న అనంతపురం రేంజ్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వీరికి పూలమొక్కలను అందించి తనను తాను పరిచయం చేసుకున్నారు.

# కళ్యాణదుర్గం అభివృద్ధి వైపే అమిలినేని అడుగులు

## - రాష్ట్ర మంత్రులతో అభివృద్ధిపై వినతులు




రాష్ట్ర హోం మినిస్టర్, రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి నారాయణతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం, జులై 18 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గంలో అడుగుపెట్టినప్పటి నుండి అమిలినేని అలోచనలు అన్నీ వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయలనే సంకల్పంతోనే సాగుతున్నాయి.ఎన్నికల సమయంలో ఎక్కడ నుండి పోటీ చేస్తారనే చర్చ వచ్చినపుడు తాను వెనుకబాటుతనం ఉన్న కళ్యాణదుర్గం నుండే పోటీ చేయాలని అకాంక్షిస్తున్నట్లు పేర్కొన్న అంశం గమనార్హం. టిక్కెట్టు వచ్చాక ఒక శుభముహూర్తాన కళ్యాణదర్గంలో అదిరిపోయే స్వాగత సత్కారాల మధ్య తొలి అడుగులోనే ప్రజలందరినీ అకట్టుకున్నారు. కళ్యాణ దుర్గంలో రెండు గ్రూపుల రాజకీయం ఉన్నా అవేవీ అడ్డుగా రాకుండా అత్యంత చాకచక్యంగా రాజకీయ అరంగేట్రం చేస్తూ తన వెంట నడుస్తున్న నాయకులు, కార్యకర్తలతో కలసి ఉత్సాహంగా ముందుకు సాగారు. అయన ఎన్నికల ప్రచారంలో వెనుకబడిన కళ్యాణదుర్గంను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు వచ్చానని, ప్రధానంగా జీడిపల్లి రిజర్వాయరు నుండి 114 చెరువలకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని, గ్రామీణ రహదారులను పునర్నించడంతో పాటు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలవైపే అడుగులు వేస్తామని ప్రజలకు ఎన్నికల హామీ ఇవ్వడంతో అయన మాటలను విశ్వసించిన కళ్యాణదుర్గం ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చి జిల్లాలోనే రెండస్థానం అధిక్యతతో అదరించారు. నాటి నుండి కళ్యాణదుర్గంను ఎలా అభివృద్ధి చేయాలనే తపనతోనే అయన అనుక్షణం అలోచిస్తూ అడుగులు వేస్తున్నారు. శాసనసభ్యుడుగా ప్రమాణస్వీకారం చేసాక, కొత్త ప్రభుత్వంలో మంత్రివర్గం కొలువు దీరిన తరువాత ఒక ప్రణాళిక రచించుకుని, వ్యూహాత్మకంగా అన్ని శాఖల మంత్రులను కలుపుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతూనే కళ్యాణధుర్గంలో అయా శాఖల అధ్వర్యంలో నిర్వహించాల్సిన ప్రజా సమస్యలను వివరించే ప్రయత్నం సాగిస్తున్నారు. భవిష్యత్తులో తాను నియోజకవర్గంలో సాగించే అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మంత్రుల సహకారం, ముఖ్యమంత్రి అశీస్సులు తీసుకోవాలని, ప్రజలు ఎంతో నమ్మకంతో అశిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చాలనే దృడసంకల్పంతో అయన ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.ఒక సమావేశంలో రాష్ట్ర రాజధానిలో మంత్రులను, ముఖ్యమైన నాయకులను కలుసుకుని కళ్యాణదుర్గంను అదర్శంగా తీర్చిదిద్దాలనే తాపత్రపడుతున్నట్లు అందుకే కొన్ని రోజులు తాను అందుబాటులో లేకపోవడానికి కారణమన్నట్లు చేసిన ప్రకటన అభివృద్ధిపై అశలకు అద్దంపడుతోంది.ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తొలిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంలో రెండు వందల వాహనాలతో వేలాదిగా కార్యకర్తలతో తరలివెళ్లి భారీ స్వాగత కార్యక్రమంలో అందరి దృష్టిని అకర్షించారు.రాష్ట్ర బిసి, చేనేత జౌళీ శాఖ మంత్రి సవితమ్మను కలుసుకుని అభినందించారు. అంతేకాకుండా మంత్రివర్గంలోని అన్ని శాఖల మంత్రులను కలుసుకునే కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే అభివృద్ధి వైపు మంత్రుల సహకారాన్ని అర్థిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంటు మంత్రి నారాయణను కలుసుకుని కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను, అభివృద్ధి చేయాల్సిన పరిస్థితులను వివరించినట్లు తెలుస్తోంది,అలాగే రాష్ట్ర హోంశాఖ మంత్రి అనితను కలుసుకుని శుభాకాంక్షలు తెలపడంతో పాటు కళ్యాణదుర్గం శాంతి భద్రతలపై చర్చలు చేసినట్లు తెలుస్తోంది.ప్రజలకు ఇచ్చిన మాటతో 114 చెరువులకు సాగునీరు, గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు, రహదారులపైనే ప్రధాన ఫోకస్ పెట్టి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.యువతకు ఉపాధి కల్పనలో భాగంగా తొలిసంతకంతో డిఎస్సీపై అశలు చిగురించిన యువతకు ఉచిత డిఎస్సీ మోగా శిక్షణా శిబిరాలను నిర్వహించి ఊతం ఇచ్చే కార్యక్రమం ఈ ప్రాంతంలో బహుళ ప్రశంసలు అందుకుంది. మరోవైపు యువ క్రీడాకారుల కోసం ఐపిఎస్ తరహాలో కళ్యాణదుర్గం ప్రీమియర్ లీగ్:(కెపిఎస్) క్రికెట్ పోటీల నిర్వహణ ప్రజల, యువకుల దృష్టిని అకర్షిస్తోంది.ఈ నేపథ్యంలో తొలి అసెంబ్లీ సమావేశాల అనంతరం కళ్యాణదుర్గం అభివృద్ధి వైపు అమిలినేని అడుగులు ఎలా వేస్తారోనని ఈ ప్రాంత ప్రజలు కొండంత అశలతో ఎదురు చూస్తున్నారు.

# సుపరిపాలనకు మరో ముందడుగు

## - జిల్లాలో అన్ని శాఖల పరిధిలో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యం
## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త**

జిల్లాలో సుపరిపాలనలో మరో అడుగు ముందుకు వేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మంచి ఆలోచనకు బీజం వేశారు. గురువారం ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యంగా జిల్లాలో వున్న దాదాపు 103 శాఖల పరిధిలోని రోజువారి నివేదికలు అందించేవిధంగా చర్యలు చేపట్టారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు, తదితర అంశాలపై రోజు మానిటరింగ్ చేసేలా దృష్టి సారించారు. ప్రతి రోజు డ్రైవ్ చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీని ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారిగా రెవెన్యూ సర్వీసెస్, డ్వామా ఎన్ఆర్ఇజిఎస్ పనులు పలు శాఖల పరిధిలో కొన్ని కార్యక్రమాలను సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. అలా కాకుండా అన్ని శాఖల పరిధిలోను రోజు మానిటరింగ్ చేయడం ద్వారా తాజాగా వివరాలు అందుబాటులో వుంటాయన్నారు. జిల్లా అధికారి అంటే చాలా బాధ్యత వున్న హోదా అని మంచి సాధన కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడం ద్వారా మీకు ఇచ్చిన హోదాకు న్యాయం చేయాలని అందరికి క్రమశిక్షణ వుండాలన్నారు. 24 గంటల్లోగా అన్ని శాఖలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఓ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజరావు, కలెక్టరేట్ ఏఓ అంజన్‌బాబు, సిపిఓ అశోక్‌కుమార్, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్‌ఖాన్, మైన్స్ డిడి నాగయ్య, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, చేనేత జౌళిశాఖ ఏడి అప్పాజీ, మార్కెటింగ్ ఏడి చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, డిటిడబ్ల్యుఓ రామాంజినేయులు, డిసిఓ అరుణకుమారి, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, ఆనంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్‌చంద్ర, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

# శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకండి.. విఘాతం కలిగిస్తే చర్యలు చేపట్టండి

## - బేసిక్ పోలీసింగ్ మెరుగుపర్చండి.. సీట్లు రీఆర్గనైజ్ చేయండి - డిఎస్పీలు, అదనపు ఎస్పీలతో ఎస్పీ ప్రత్యేక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కెవి.మురళీ కృష్ణ

**అనంతపురం, జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి**

శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ సూచించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిగా జిల్లాలోని డిఎస్పీలు, అదనపు ఎస్పీలతో ఎస్పీ డిపిఓలోని తన ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహజంచారు. ముందుగా జిలీల్లాలోని తాజా పరిస్థితులను సమీక్షించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, ప్రజల్లో భరోసా కల్గించడంలో దోహదం చేసే బేసిక్ పోలీసింగ్‌ను మెరుగు పరుచుకోవాలన్నారు. బీట్లు రీ ఆర్గనైజింగ్ చేయాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిగా వేయాలన్నారు. ప్రతీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తప్పకుండా తరుచూ గ్రామాల సందర్శన చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి సమస్యలను మొగ్గ దశలో తుంచేయాలన్నారు. సిబ్బంది, అధికారులు అనే తేడా లేకుండా హోదాలు మరిచి అందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో మెరుగైన పోలీసింగ్‌కు ఎలాంటి చర్యలు చేపట్టాలో ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, డిఎస్పీలు టివివి ప్రతాప్, జనార్ధన్‌నాయుడు, బి.శ్రీనివాసులు, శివ భాస్కర్‌రెడ్డి, బివి.శివారెడ్డి, మునిరాజ(ఏఆర్), ఎస్‌బిసిఐ ఇందిర పాల్గొన్నారు.

# అడ్డంకుల నడుమ నీరు పారడం కష్టమే..!!



నింబగల్లు గ్రామంవద్ద హెచ్ఎల్‌సీ రెగ్యులేటర కట్టడం రాళ్లు ఊడిపోయిన దృశ్యం



మోపిడి గ్రామంవద్ద పీఏబీఆర్ లింక్ ఛానల్ కూలిపోయిన దృశ్యం

- -నింబగల్లువద్ద శిధిలావస్థలో హెచ్ఎల్‌సీ, జీబీసీ రెగ్యులేటర్లు
- -కట్టడాల రాళ్ళు ఊడిపోయి తుప్పుపట్టి ధ్వంసమైన షట్టర్లు
- -కూలిపోయిన పీఏబీఆర్ లింక్ ఛానల్ శిధిలాలు తొలగించని దైన్యం
- -జంబు, పిచ్చిమొక్కలు రాళ్ళతో నిండిపోయి కనిపిస్తున్న హెచ్ఎల్‌సీ
- -ఇదివరకు కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన కాలువ గట్లు
- -21న హెచ్ఎల్‌సీకు నీళ్ళు విడుదల కానున్నా అధికారుల్లో లేని కదలిక
- -నీళ్లొస్తే 6 నెలలుగా నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యకు పరిష్కారం



కాలువలో జంబు, పిచ్చి మొక్కలు పెరిగిపోయిన దృశ్యం



హెచ్ఎల్‌సీ షట్టర్లు తప్పుపట్టి అధ్వాన్నంగా ఉన్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త**

ఈనెల 21న తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు నీటి విడుదల జరుగనుండగా రెగ్యులేటర్లు, కాలువకు కనీస మరమ్మతులు చేయడంపై సంబంధితశాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించకపోవడ ం విమర్శలకు తావిస్తోంది. కాలువ పొడవునా రెగ్యులేటర్లు శిధిలమై కట్టడాలు, లైనింగ్ రాళ్ళు ఊడిపోయి, షట్టర్లు తుప్పుపట్టి, కాలువ నిండా జంబు, పిచ్చిమొక్కలతో అధ్వాన్నంగా కనిపిస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అదే పరిస్థితి హెచ్ఎల్‌సీ అనుబంధ జీబీసీ కాలువలోనూ కనిపిస్తోంది. అధ్వాన్నంగా ఉన్న, భారీ వర్షాలకు కోతకు గురైన కాలువల్లో నీరు ఎలా పారుతుందో అధికారులకే తెలియాలని రైతులు, స్థానికులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే...

అనంతపురం జిల్లాకు సాగు, తాగునీటిని అందించే హెచ్ఎల్‌సీ, జీబీసీ కాలువల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. హెచ్ఎల్‌సీ కాలువ జిల్లా సరిహద్దు నుండి అస్తవ్యస్థంగా తయారైంది. కాలువకు ఇరువైపులా లైనింగ్ రాళ్ళు ఊడిపోయి అధ్వాన్నంగా కనిపిస్తోంది. జీబీసీ కాలువ ఆధునికీరరణ పూర్తిగా జరుగకపోవడంతో అనేక చోట్ల ఈ కాలువ పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. మోపిడి గ్రామంవద్ద పీఏబీఆర్ లింక్ ఛానల్ కూలిపోయి ఐదేళ్ళు గుడస్తున్నా కనీసం శిధిలాలను కూడా తొలగించకపోవడం విమర్శలకు తావిస్తోంది. మోపిడి గ్రామంవద్ద నుండి పీఏబీఆర్ వరకు కాలువ పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకునే నాధులే కరువయ్యారు. గత ఏడాది సరైన వర్షాలు లేకపోవడం, తుంగభద్ర జలాశయంలో నీటి లభ్యతలేక హెచ్ఎల్‌సీ, జీబీసీలకు అర్థాంతరంగా నీటిని నిలిపివేసిన క్రమంలో జిల్లాలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడగా ఆయా కాలువల క్రింద పంటలు పెట్టుకున్న ఆయకట్టు దారులుసైతం తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఈ ఏడాది తుంగభద్ర జలాశయానికి నీటి లభ్యత ఆశాజనకంగా ఉండగా గురువారం సాయంత్రానికి జలాశయంలో 46.802 టీఎంసీల నీరు నిలువ ఉండటం ఇన్‌ఫ్లో కూడా 1,04,060 క్యూసెక్కులు ఉండటంతో ఈనెల 21న జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు విడుదల చేయనున్నారు. దీంతో ప్రధానంగా గత 6 నెలల కాలంగా తీవ్రమైన తాగునీటి సమస్యతో సతమతమవుతున్న ప్రజలకు ఊరట లభించనుంది. ఈక్రమంలో హెచ్ఎల్‌సీలో నీరు పారడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్ని అడ్డంకులు దాటుకొని నీరు పారడం కష్టమని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలువగట్లు కోతకు గురయ్యాయని గండ్లు అవకాశాలు లేకపోలేదని రైతులు చెబుతున్నారు. నీటి పారుదలశాఖ అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించే పరిస్థితులు తెచ్చుకోకుండా కాలువలకు నీటి విడుదల ఆగిపోయిన తరువాత నుండి మరమ్మతులు చేసి ఉంటే నీరు పారేందుకు ఇప్పుడు ఎలాంటి అవాంతరాలు ఏర్పడి ఉండేవి కావని చెబుతున్నారు. హెచ్ఎల్‌సీ, జీబీసీ అధికారులు ఇప్పటికిప్పుడు మరమ్మతులు చేపట్టే పరిస్థితులు లేకపోయినా కనీసం కాలువల్లో నీరు పారేందుకు అడ్డంకులు లేకుండా కనీస చర్యలు చేపట్టాల్సి ఉంది.

# ఇంటి పట్టాల పేరుతో పదివేల కోట్లు లూటీ




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

- -ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడంతో వైసీపీలో గుబులు
- - మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తే సహించం
- - తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..
- - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జులై 18 ప్రభాతవార్త**

గత వైసీపీ ప్రభుత్వంలో 1.75 లక్షల ప్రభుత్వ భూములను ఆక్రమించి 36 వేల కోట్లు దోచేశారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గురువారం కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఐదేళ్ల విచ్చల విడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారని సిట్టింగ్ జడ్జితో విచారణ చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఇంటి పట్టాల పేరుతో 10వేల కోట్లు లూటీ చేశారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడంతో వైసీపీలో గుబులు మొదలైంది అన్నారు. సహజ వనాలను దోపిడీ చేసి ఇష్టానుసారంగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. జగనన్న కాలనీలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని వైసీపీ నాయకులు చేసిన భూ కబ్జాలను వెలికి తీస్తామన్నారు. నియోజకవర్గంలో భూ కబ్జాలకు హద్దులు లేవని ఐదేళ్లపాటు విచ్చల విడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారని మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తే సహించేదే లేదన్నారు. తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదరికం లేని సమాజమే తమ లక్ష్యమని తెలిపారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వానికి 50 సార్లు సవాల్ విసిరానని కబ్జాలు నిరూపించాలని డిమాండ్ చేసినప్పటికీ నిరూపించలేకపోయారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారి వివరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టనున్నారు. అక్రమ లే ఔట్లని అధికారులకు తెలిపామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కబ్జాలకు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సహకరించారని ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసిన వారికి వచ్చే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతున్నామన్నారు. తన పేరు చెప్పుకొని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డబ్బు సంపాదించుకోవడానికి రాజకీయాలు చేయలేదని ఊరికోసం అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తామన్నారు. ఎవరిపై ఎటువంటి రాజకీయ కక్షలు ఉండవని తప్పులు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ఆలోచన మాత్రం లేదన్నారు. సమాజం కోసం ఊరిలో పిల్లల భవిష్యత్తు కోసం పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# బిటిపి కాలువల పనులకు అనుమతులు ఇవ్వండి

## -ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం, జూలై 18 ప్రభాతవార్త**

కరువుకు కాణాచి అయిన కళ్యాణదుర్గం ప్రాంత రైతుల కలల ప్రాజెక్టు బిటిపి కాలువ పనులకు అనుమతులు ఇచ్చి 114 చెరువులకు సాగునీరు అందించే హామీని నెరవేర్చేందుకు అశీర్వదించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు గురువారం రాజధానిలో కేంద్ర పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలుసుకుని ఈ మేరకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా 114 చెరువులకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చామని, ఈ హామీని నెరవేర్చేందుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించామన్నారు.ఈ మేరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# జగన్‌ను కలిసిన వేణురెడ్డి

హిందూపురం, జూలై 18 ప్రభాతవార్త



విమానాశ్రయంలో జగన్‌తో వేణురెడ్డి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం బెంగుళూరు విమానాశ్రయంలో హిందూపురం వైసిపి నేత గుడ్డంపల్లి వేణురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగుళూరు నుండి విజయవాడకు వెళ్లేందుకు సతీసమేతంగా జగన్ విమానాశ్రయంకు వచ్చిన సందర్భంగా వేణురెడ్డి కలిసి మాట్లాడారు.

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించండి

## - సచివాలయం సిబ్బందికి వినతి

లేపాక్షి, జూలై 18 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న కౌలు రైతులు

మండలంలోని లేపాక్షి, కంచిస ముద్రం, చోళస ముద్రం, కల్లూరు సచివాలయాల పరిధిలోని కౌలు రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సచివాలయం సిబ్బందికి గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నరసింహులు మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు పెట్టుబడి సాయంగా ఇస్తామన్న 20 వేల రూపాయలను వెంటనే కౌలు రైతులకు అందచేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ పంటలు పెట్టుబడికి రైతులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో బిగించిన మీటర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పలువురు రైతులు మల్బరీ సాగు చేస్తున్నారని పట్టుగూళ్ల ధరలు పూర్తిగా క్షీణించాయన్నారు. ప్రభుత్వం కిలో పట్టుగూళ్లను ఇన్సెంటివ్‌గా 50 రూపాయలు ప్రస్తుతం పట్టు రైతులకు ఇన్సెంటివ్ 65 కోట్లు ప్రభుత్వం నుండి రావాల్సి వుందన్నారు. భూ యజమాని సంతకం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతులకు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, తిప్పన, ధనసింహంమూర్తి, అంజి, గంగరత్నమ్మ, ప్రేమావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్‌ఎఫ్ లేపాక్షి మండల కమిటీ ఏర్పాటు



మాట్లాడుతున్న ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి

లేపాక్షి, జూలై 18 ప్రభాతవార్త

ఏఐఎస్‌ఎఫ్ కమిటీని బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించి 31 మందితో ఏఐఎస్‌ఎఫ్ నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఏఐఎస్‌ఎఫ్ కట్టుబడి వుందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐఎస్‌ఎఫ్ నిరంతరంగ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్షునిగా వసంత్, కార్యదర్శిగా పవన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా నితిన్, ప్రశాంత్, త్రిదేవ్, సహాయ కార్యదర్శులుగా అవి, రోహిత్, గణేష్, మునాఫ్, హరీష్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గం అధ్యక్షులు దేవరాజ్, నాయకులు కలందర్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

లేపాక్షి, జూలై 18 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న అంజాద్ అహ్మద్

మండలంలోని చోళసముద్రం టోల్ ప్లాజా సమీపంలో మంగళవారం రాత్రి ఒక వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. లేపాక్షి ఎస్ఐ గోపి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం ఆర్టీసి కాలనీకి చెందిన అంజాద్‌అహ్మద్ (40) అనే వ్యక్తి కొంతకాలంగా నోటి క్యాన్సర్‌తో తీవ్ర ఇబ్బందులు పడేవాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి నుండి బయటకు వచ్చి చోళసముద్రం సమీపంలో ని టోల్‌ప్లాజా వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం అటుగా వెళుతున్న కొందరు మృతదేహాన్ని గమనించి విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు హిందూపురంకు చెందిన వాడిగా గుర్తించి వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి మహబూబ్‌బాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎంపిడీఓ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎంపిడీఓ,జడ్‌పిటీసి



మొక్కలు నాటుతున్న జడ్‌పిటీసి ప్రభావతమ్మ

బ్రహ్మసముద్రం జూలై 18 ప్రభాతవార్త, మండల కేంద్రం లోని ఎంపిడీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడీఓ దాసానాయక్ అధ్యక్షతన ఎంపిడీఓ కార్యాల యం పరిసరాల్లో మొక్కలు నాటారు మానవాళికి ప్రాణవాయువు అందించే చెట్లనుప్రతి ఒక్కరూ నాటి వాటి సంరక్షణ భాధ్యతగా తీసుకొని చెట్లను పెంచాలని జడ్‌పిటీసి ప్రభావతమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో ఏఓ నందకిషోర్,ఈఓ జయప్రకాష్,మల్లికార్జున, తెదేపా నాయకులు శివారెడ్డి,కెంచప్ప,ఎర్రిస్వామి, పరమేష్,మోహన్, గోవిందు, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి : డిసిఓ

కంబదూరు, జూలై 18 ప్రభాతవార్త



డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయిస్తున్న దృశ్యం

మండలంలోని తిమ్మాపురం గ్రామం లోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలతలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించినట్లు జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల డిసిఓ మురళీ కృష్ణ గురువారం మీడియాకు తెలిపారు. కొద్ది రోజుల క్రితం వార్తపత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన ఆయన ఎప్పటికప్పుడు మండల అధికారులతో, ప్రజా సంఘాల నేతలతో డ్రైనేజీ సమస్యపై పర్యవేక్షిస్తూ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న ఆయనకు గురుకుల పాఠశాల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా శ్రీ సత్యసాయి జిల్లాలో గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా సంబంధించిన ప్రిన్సిపాల్ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఘనంగా మొహరం వేడుకలు



మొహరం వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 18 ప్రభాతవార్త

మండల కేంద్రం లో మొహరం వేడుక లను ఘనంగా జరు పుకున్నారు. రెండు రోజుల నుంచి జరిగిన మొహరం వేడుకలు గురువారం ముగిశా యి. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి పుర వీధుల్లో భక్తి శ్రద్ధలతో పీర్లను తిప్పుతూ హిందూ ము స్లిం సోదర భావానికి ప్రతీకగా నిలిచే మొహరం పండుగ కన్నుల పండుగగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలుపాల్గొని మొక్కులుచెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు.

# పంటల నివారణ చర్యలపై అవగాహన

కంబదూరు, జూలై 18 ప్రభాతవార్త



కర్బూజా పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోఓ గుండ్లపాలెం ఉద్యాన శాఖ అధికారులు పర్యటించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి ఫిరోజ్ ఆదేశాల మేరకు ఉరవకొండ ఉద్యాన శాఖ అధికారి నెట్టికంఠయ్య, రాప్తాడు ఉద్యాన శాఖ అధికారి రత్నకుమార్ ఈ సందర్భంగా ములకనూరు, గుద్దెళ్ల గ్రామాలలో రైతులు సాగుచేసిన కర్బుజపంటలను పొలాల వద్దకు వెళ్లి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. ఉద్యాన పంటలు సాగు చేసే సమయంలో తలెత్తే సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. వీటితోపాటు పంట నివారణ చర్యలపై రైతులకు సాంకేతిక బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎంల ఫోటోలు ఏర్పాటు

కుందుర్పి, జూలై 18 ప్రభాతవార్త



ఫోటోలను అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని అపిలేపల్లి సచివాలయం సిబ్బందితో కలిసి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలను మాజీ మండల కన్వీనర్ కెపి, గ్రామ కమిటీ కన్వీనర్ రామాంజినేయులు, జనసేన కోఆర్డినేటర్ ఏవి.చలపతి, మాజీ సర్పంచు ఓబులేసు, జనసేన మండల అధ్యక్షులు జయకృష్ణ, మాజీ ఎంపిటిసి భీమప్ప, వీరాంజినేఉలు, జనరల్ సెక్రెటరీ, మహాదేవ, ఎంహెచ్.రాయుడు, అల్తాఫ్, అంజి పాపన్న, నరసింహులు, పురుషోత్తం, సురేష్, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి వచ్చిన వారిని గుర్తించుట.. నిర్మూలించుట

బెలుగుప్ప, జూలై 18 ప్రభాతవార్త



కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలో కాలవ పల్లి గ్రామంలో ఉప ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కార్తికొరెడ్డి, డా.ప్రియాంక ఆధ్వర్యం లో కుష్టు వ్యాధి వచ్చిన వారిని గుర్తించి, నిర్మూలించు కార్యక్రమంపై ఈ నెల 18 నుంచి ఆగస్టు 2 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్‌కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఆశావర్కర్, వాలెంటీర్‌లతోపాటు వెళ్లి కుష్టి వ్యాధిపై వారిని పరిశీలించి, వెంటనే ప్రభుత్వ వైద్యాధికారికి తెలియజేయాలన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారికి డిఎంటి మందులను పంపిణీ చేయాలని తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధి లక్షణాలు చర్మంపై స్పృహ లేని మచ్చలు, చెవులపైన, ఎదపైన నొప్పి లేకుండా ఉన్నవారిని, బుడిపెలు రావడం, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవడం, కన్నులు మూత పడుతుండటం, కాలిలో చెప్పులు జారుతుండటం, చేతులు కాళ్లు వంకర్లు తిరుగుతూ ఉండటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇలాంటి వారు వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించానలి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈఓ విజయ్‌కుమార్, మండల సూపర్‌వైజర్ వెంకటరమణ, పిహెచ్‌ఎన్ సరోజ, రవీంద్ర, ఎర్రమ్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు

శెట్టూరు, జూలై 18 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మంపల్లిలో మొహరం వేడుకలను ఎంతో వైభగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలోఓ సందడి వాతావరణం నెలకొంది. డప్పు చప్పుళ్లు, గుండం ఆటలతో సవారీ బంగ్లాలు మార్మోగిపోయాయి. భక్తులు ఆయా సవారీ బంగ్లాల వద్దకు పిల్లాపాపలతో కలిసి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఒక్కో గ్రామంలో ఒక్కో పేరుతో సవార్లను పిలుచుకుంటూ వేడుకలను నిర్వహించటున్నారు. దీంతో గ్రామ గ్రామాన సందడి నెలకొంది. గ్రామంలో నెలకొన్న పీర్ల స్వామిని గ్రామస్తులు ఆరాదిస్తున్నారు. గ్రామ పీర్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# మొక్కలు పెంచే కార్యక్రమం



మండల స్థాయి అధికారులు మొక్కలు నాటుతున్న దృశ్యం

బెలుగుప్ప, జూలై 18 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ సుబ్బ రాజు, తహశీల్దారు హరినాథ్‌రావు, సబ్ ఇన్స్‌పెక్టర్ శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు మొక్కలు పెంచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షిస్తూ వృక్షంగా పెరిగే వరకు కాపాడాలని కోరారు. వేప, సుంకేలు, మర్రి, కానుగ, నేరేడు వంటి మొక్కలను నాటారు. కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లకు ఈ నెల 23 నుంచి 25 వరకు ఆధార్ స్పెషల్ కాన్సెస్ చర్చించుట, బయోమెట్రిక్ అటెండెన్స్‌పై ఈ సర్వీసులపై చర్చించే కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఈ సమస్యలను డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామాల్లో ఉండే ప్రజలకు తెలియజేయాలని ఎంపిడిఓ సుబ్బరాజు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున డిమాండ్

డి.హీరేహాళ్, జూలై 18 ప్రభాతవార్త:



గ్రామ సచివాలయ అధికారికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20 వేలు, 2023ఇన్సూరెన్స్ ప్రకటించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులకు 200రోజులు పనులు కల్పించాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన మండల కేంద్రం లోని గ్రామసచివాలయ అధికారిని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023ఖరీఫ్ రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, సకాలంలో వర్షాలు రాక సాగుచేసిన వేరుశెనగ, పప్పు శెనగ, కంది, మిరప, పత్తి, ఆముదం, జొన్న, కొర్ర, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, మినుములు, పెసలు, అలసందులు, స్వయాభిను, ఉలవలు, తెల్లపూసలు, ఇతర పంటలకు పూర్తిగా నష్టం జరిగిందన్నారు. ఆ పంటలకు సాగుచేసిన మిరప పంటకు చివర్లో నీరు ఉండక తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడం వల్ల చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కు తోచని స్థితిలో రైతులు, కౌలు రైతులు ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2023సంవత్సరంలో 28మండలాలను, రవిలో 19మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదని, తక్షనం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సహాయం వెంటనే రైతుల ఖాతాలకు జమా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2023ఖరీఫ్ రబీలో పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పంటల బీమా ప్రకటించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రుణాలు పంట నష్టపరిహారం, కౌలు రైతులకు ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు 200రోజులు పనులు కల్పించి 600రూపాయలు రోజు కూలీ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గ్రామంలో వ్యవసాయ విద్యుత్ మోటార్లు ఉన్నాయని, గత ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తే రాజకీయం అనుసంధానంతో నిమిత్తం లేకుండా రైతులు అందరూ ఏకమై మీటర్లు పెట్టకుండా అడ్డుకున్న విద్యుత్ మోటార్లు పెట్టేందుకు తెచ్చిన ప్రభుత్వ జీఓ నెంబర్ 22ను రద్దు చేయాలని, ఉచిత విద్యుత్ కొనసాగించాల్సిందిగా కోరారు. గ్రామాల్లో రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులకు భూ యజమాని సంతకం తప్పనిసరి చేశారని, దాని వలన కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం రైతు బికాడులు ఇవ్వాలని, పెట్టుబడి సాయం బ్యాంకు రుణాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కూడా అమలు చేయాలన్నారు. గ్రామంలో భూమిలను వ్యవసాయ కార్మికులు, పేద రైతులు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులకు వెళుతున్నారని, కరువు సకాలంలో ఉపాధి పని మాకు జీవన ఉపాధిని కల్పిస్తున్నది కుటుంబానికి వంద రోజులు పని దినాలు ప్రభుత్వమే నిర్ణయించిందని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వర్షా ప్రభావం పరిస్థితుల వలన వ్యవసాయం పనులు దొరకడం లేదని, కావున ఉపాధి హామీ పని 200రోజులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.గంగాధర, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పాండు రంగస్వామి రథోత్సవం...

రాయదుర్గం, జూలై 18 ప్రభాతవార్త:



స్వామివారి రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు...

పట్టణంలోని బళ్లారి రోడ్డులో వెలసిన శ్రీ రుక్మిణి పాండురంగస్వామి రథోత్సవం గురు వారం వైభవంగా జరిగింది. ముందుగా ఆలయంలో ఉన్న స్వామివారికి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాబి షేకం, వస్త్రఅంకరణ, పుష్పఅలంకరణ, ఆకుపూజ, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిరిని ప్రత్యేక అలంకరించిన రథం పై రుక్మిణి పాండురంగస్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయం నుండి బళ్ళారి రోడ్డు మీదుగా వినాయకసర్కిల్, తేరుబజార్, వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు మేళతాలాలు, గీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కారక్రమంలో స్వకులసాలి సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు, యువనాయకుడు కాలవ భరత్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.



స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయంలోకి తీసుకెళుతున్న కాలవ భరత్

# నీటి సమస్యపై ఫిటర్లను ఆరా తీసిన ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప...

రాయదుర్గం, జూలై 18 ప్రభాతవార్త:



ఫిటర్లతో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ శిల్ప...

పట్టణంలో నెలకొన్న నీటి సమస్య పై మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప గురువారం మున్సిపల్ ఫిటట్టర్లను మరియు వాటర్ లైన్ మాన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఏర్పడుతున్న నీటి సమస్యల గురించి తెలుసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డులలో మోటరన్ల రిపేరీ ఉన్న వాటిని త్వరితగతిన మరమ్మతులు చేయించాలని సూచించారు. అదనపు ట్యాంకర్లతో వార్డులలో నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాలబై జలధితో ముగిసిన మొహరం ఉత్సవాలు



జలధికి వెళుతున్న పీర్లు..

కణేకల్లు, జూలై 18 ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా మొహరం ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం కాలబై పీర్ల దేవుడు ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన రహదారి గుండా జలదికి పోవడంతో నేటితో మొహరం ఉత్సవాలు పూర్తి అయ్యాయి. మండల వ్యాప్తంగా బుధవారం సాయంత్రానికి పీర్ల దేవుళ్ల జలధికి తరలి వెళ్లారు. కణేకల్లు మండల కేంద్రంలో ఉండే కాలబై పీర్ల దేవుడు ప్రత్యేకంగా ప్రతి ఏటా ఒక్కరోజు ఆలస్యంగా జలధికి తరలివెళ్లడంతో వేలాది మంది భక్తులు స్వామివారి వెనకాల జలాధికి తరలి వెళ్లారు. ఉదయాన్నే కాలబై పీర్ల దేవునికి చక్కర చదివింపులు, తులాభారాలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు.

# యాధవ సంఘం మరియు వేణుగోపాలస్వామి నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక...

రాయదుర్గం, జూలై 18 ప్రభాతవార్త:



నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులు...

పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం మరియు యాదవ సంఘం నూతన కమిటిని గురువారం స్థానిక సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా రామ్మూర్తిస్వామి, బిఎన్ తిప్పేస్వామి, ఆగ్రహారం రామాంజినేయులు, మోపూరి చంద్రశేఖర్, మామిళ్ల కృష్ణప్రసాద్, జిఎన్ నరసింహులు, దాసరి తిమ్మప్ప, ఎన్ఎండిసి చిక్కణ్ణ, ఏటూరి వసంతరాజు, మేకల శ్రీనివాసులు, లాయర్ లోకానంద, అధ్యక్షులుగా బంగి ఉమాశంకర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రామస్వామి, జక్కల బాస్కర్, ప్రధాన కార్యదర్శులుగా కేడిమి లక్ష్మీనారాయణబాబు, మోపూరి రాజేష్, కోశాధికారి మూలింటి నాగరాజు, ఉప కోశాధికారి బత్తల లోకేష్, ప్రచార కార్యదర్శులుగా ఆవుల మనోహర్, శిరివాళం ప్రసాద్, మోపూరి శ్రీకాంత్, ఆగ్రహారం కిరణ్, బంగి రమేష్, తరూరు జగదీష్‌లను ఏకగ్రీవంగా ఎంపియ్యారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

రాయదుర్గం, జూలై 18 ప్రభాతవార్త:



అవగాహన కల్పిస్తున్న న్యాయాధికారులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర సేవ న్యాయాధికారుల సంస్థ ఆదేశాల మేరకు రహదారి భద్రత చట్టం నియంత్రణ ఏ విధంగా అమలు చేయాలని చర్యలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని(ఎంఎల్‌సి)మండల లీగల్ కమిటి అసోషియేషన్ కమిటి అధ్యక్షులు శోభరాణి తెలిపారు. గురువారం ప్యారలీగల్ వాలంటరీ, బార్ అసోషియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు లోకానంద సహకారంతో హెల్మెంట్ ధరించడం పై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు స్థానిక కోర్టు నుండి లక్ష్మీబజార్ మీదుగా రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్ తదితర ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధులు, ప్రజలు, పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ మురళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# హరిత అనంతలో భాగస్వాములు కావాలి...ఎంపిడిఓ



మండల పరిషత్ ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు

డి.హీరేహాళ్, జూలై 18 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటా హరిత అనంతలో భాగ్యస్వాములు కావాలని ఎంపిడిఓ రఘునాథ్ పిలుపునిచ్చారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఆయన పాలానాధికారి బలరాంరావు, ఉపాధిహామీ ఏపిఓ రామకృష్ణ, టి.రవి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను మహారుక్షాలుగా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నాటిన మొక్కలతో పెద్ద వనాలుగా చేయాలని ఆయన తెలిపారు. వివిధ కార్యాలయాల ఆవరణలో మొక్కల పెంపకంలో భాగంగా మండల పరిధిలోని నాగలాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 400లు మొక్కలు నాటడం జరిగిందన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ విభాగంలో డి.హీరేహాళ్ మలపనగుడి రహదారికి ఇరువైపులా 1200లు ఉపాధిహామీ సిబ్బందితో కలిసి నాటడం జరిగిందని ఎంపిడిఓ చెప్పారు. మండల కేంద్రం సమీపంలో బ్లాక్ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. మొక్కలు నాటి సంరక్షించాలన్న ఆంశంపై ఎంపిడిఓ కార్యాలయం ముందు ఉపాధి హామీ, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ పథకం కూలీలుతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిఏలు శ్రీనివాసులు, నరసన్న, సుధాకర్, గురుమూర్తి, క్షేత్ర సహాయకులు సిద్దేశ్‌నాయక్, తిప్పేస్వామి, నాగరాజు, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

## - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలోని రాఘవేంద్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో రక్తదాన శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రతి 3 నెలలకు ఒకసారి లేదా సంవత్సరంలో ఒకసారైనా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో భాగం కావాలన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న రైపర్ మేనేజ్‌మెంట్, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు. ఇందులో భాగంగా జాయింట్ కలెక్టర్ రక్తదానం చేశారు. జెసి నిస్వార్థ చర్య ఇనిస్టిట్యూట్ యొక్క అధ్యాపకులు, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. అలాగే విద్యార్థులు, సమీప గ్రామాల ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పద్మనాభరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.నాగశుభ, డాక్టర్ యు.వీరేంద్ర, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ త్రివేణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కె.భారతి, సెక్రటరీ మోహన్‌కృష్ణ, సిబ్బంది, ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత బిసతి భరత్, మారుతి, కిరణ్‌సాయి, సామాజికవేత్తలు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

# మధ్యానికి భానిసై ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువకుడిని కాపాడిన కిమ్స్ సవేరా వైద్యులు

అనంతపురం సిటీ, జూలై 18 ప్రభాతవార్త

చిన్న వయస్సులోనే మద్యానికి బానిసై ప్రాణాల మీదికి తెచ్చుకున్న యువకుడికి కిమ్స్ సవేరా వైద్యులు చికిత్స అందించి ప్రాణాలను కాపాడారు. జిల్లాలోని హిందూపురం ప్రాంతానికి చెందిన లోకేష్ 10వ తరగతి నుంచి మద్య పానానికి అలవాటు పడ్డాడు. అయితే మద్య పానం వల్ల పాంక్రియాట్ (క్లోమం) పూర్తిగా పాడై కుళ్లిపోయిన స్థితికి చేరుకుని ప్రాణాపాయ స్థితి ఏర్పడింది. ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉండటంతో శస్త్ర చికిత్స చేసిన బతికే అవకాశాలు లేవని బెంగుళూరుతోపాటు పలు ప్రాంతాలలోని వైద్యులు బాదితునికి చికిత్స అందించేందుకు అయిష్టత చూపారు. దీంతో బాధితున్ని కిమ్స్ సవేరాకు తీసుకురాగా కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.మహ్మద్‌షాహిద్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సలు అందించారు. ఇన్‌ఫెక్షన్ తీవ్రతను తగ్గించి మెరుగైన చికిత్సలు అందించడం ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఇలాంటి చికిత్సలకు బెంగుళూరు వంటి నగరాల్లో రూ.10లక్షల వరకు ఖర్చు కానుండగా కిమ్స్ సవేరాలో రూ.2 లక్షలకే చికిత్సను అందించారు. ఈ సందర్భంగా కిమ్స్ సవేరా వైద్యులు, యాజ మాన్యానికి లోకేష్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.



యువకుడితో కిమ్స్ సవేరా వైద్యులు

# రాష్ట్రానికి ప్రతిష్టాత్మక అవార్డు.. జగన్‌పాలనకు నిలువెత్తు సాక్ష్యం

అనంతపురం, జూలై 18 ప్రభాతవార్త బ్యూరో

2023-24 సంవత్సరానికిగాను మన రాష్ట్రానికి, నీతి అయోగ్ ప్రతిష్టాత్మక అవార్డును ప్రకటించడం ఒక సంచలనం అని వైఎస్ఆర్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.రమణ పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో స్థిరాస్తి, సుస్థిరాభివృద్ధి సూచికలలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన కారణంగా, నీతి అయోగ్ ప్రతిష్టాత్మకమైన అవార్డు ప్రకటించడం చారిత్రాత్మకం, ఏడు కేటగిరిల్లో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలబడిందన్నారు. ఇలాంటి పాలనను ఆదర్శంగా తీసుకోవాల్సిన నేటికూటమి ప్రభుత్వం పూర్తి భిన్నమైన పద్దతులలో విధ్వంసాన్ని సృష్టించడానికి పూనుకుందన్నారు.

ఇప్పటికైనా ఇలాంటి అభివృద్ధి విషయాలపై దృష్టి పెడితే రాష్ట్రం మరింత పురోగాభివృద్ధి చెందడంతోపాటు దేశ విదేశాలలో మన పేరు ప్రతిష్టలు మారుమ్రోగుతాయి. కానీ కేవలం గత ప్రభుత్వం చేసిన చెడుపై రంధ్రాన్వేషణ చేయడం, కక్ష పూరిత చర్యలతో రాష్ట్రం ప్రతిష్టను మరింత దిగజార్చుతున్నారన్నారు.

# పనితీరు మెరుగుపరుచుకోండి

## -జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ - పలు పథకాల అమలుపై సమీక్ష

శ్రీసత్యసాయిజిల్లా, జులై 18, ప్రభాతవార్త ప్రతినిధి:

అధికారులు తమ పనితీరు పూర్తిగా మెరుగుపరుచుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సూచించారు. గురువారం ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలౌతున్న వివిధ సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పట్టణంలోని చిన్నంపల్లి జడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించికలెక్టర్ మధ్యాహ్నభోజనం పథకం కొరకు నిల్వ ఉంచిన సరుకులను ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మతో కలసి పరిశీలించారు. మెను ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని, ముఖ్యంగా గుడ్డు, చిక్కీ, రాగిజావ సక్రమంగా అందించాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల హాజరు శాతం ప్రకారం భోజనం సిద్ధం చేయాలని, వంట చేసే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, గ్యాస్‌పైనే వంటలు చేయాలని, తరచూ ఆకస్మిక తనిఖీ నిర్వహించాలని రిమార్కులేమైనా ఉంటే తనకు సమర్పించాలని సూచించారు. విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు.

క్షేత్రస్థాయిలో గట్టిచర్యలు తీసుకోండి

జిల్లా సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా ఉంచి నాటుసారా, మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు పూర్తి నిర్మూలనకు ఎక్సైజ్, సెబ్ శాఖ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్‌తో కలసి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సెబర్ అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలౌతున్న వివిధ అంశాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్‌చర్చించారు. విస్తృతంగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని, నాటుసారా, కర్ణాటక లిక్కర్, ఆంధ్ర లిక్కర్ స్వాధీనం మద్యం ఉత్పత్తి, రవాణ డిపోలలో నిలువ, కేటాయింపులు, బార్లు తదితర వివరాలను సంబంధి శాఖ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయి ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, ఐఎంఎల్ డిపో ఏర్పాటు చేయాలని, మద్యం దుకాణాల సరఫర చేసే బ్రాంచ్, వైన్, లిక్కర్, బీర్ వివరాలను నివేదిక రూపంలో అందజేయాలన్నారు. పరివర్తక కార్యక్రమాలను విస్తృతం చేయాలని, రైతులకు నాన్యమైన ఉచిత విద్యుత్ అందించాలని, ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ అందజేస్తున్నారా? ఆరాతీశారు. రైతులకు పంట పొలాలు, పంపుసెట్ల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఎన్‌పి కుంట మండలంలో సౌరవిద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌పై సంబంధిత అధికారుల ద్వారా ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు భూపతి, యుగంధర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



: హాజరైన వివిధ శాఖల అధికారులు

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించండి

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాలు నందు జిల్లా వైద్యశాఖ, జాతీయ ఆరోగ్యమిషన్, డిసిహెచ్ఓ, మలేరియా, ఏయిడ్స్, కంట్రోల్, ఇమ్యునైజేషన్ సంబంధిత అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే డాక్టర్లు ప్రధాన కార్యస్థావరాల్లోనే నివాసముండాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యపరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, వాటిని ప్రజలకు విస్తృతంగా అవగాహనకల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 100% ప్రసవం జరగాలని, రక్తదానం, బ్లడ్ బ్యాంక్‌పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గత యేడాది బ్లడ్ బ్యాంక్‌ల నిర్వహణ, ఎంత రక్తం నిల్వ చేశారు తదితర నివేదికలు తనకు అందజేయాలని, పని చేయని సిబ్బందికి మెమోలు జారీ చేయాలని సూచించారు. ఏకీకృత వ్యాధులకు సంబందించి నిఘా కార్యక్రమం ఐడిఎస్‌పి డైటానురెండు రోజులలోపల తనకు అందజేయాలని ఆదేశించారు. కుక్కకాటు, పాముకాటు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాతృ, శిశు మరణాలను నివారించాలని, గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషియన్ ఫుడ్‌ను వారు సంపూర్ణంగా తీసుకునేలా చూసి రక్త హినత కలగకుండా చూడాలన్నారు. ప్రధాన మంత్రి స్వస్థ సురక్షయోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, మాతృ వందన యోజన, ఎన్‌క్యూఎఎస్, ఆర్‌సిహెచ్ పోర్టల్ యాప్, వివిధ అంశాలపై సమీక్షించారు. ఆసుపత్రుల భవన నిర్మాణాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.మంజువాణి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, డా.తిప్పయ్య, డా.కుళ్ళాయప్ప నాయక్, అనురాధ, కళాధర్, డా.నివేదిక, వీరమ్మ, ఇతర మెడికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీకెండ్ వినోదం.. డిడి రిటర్న్స్ జీ సినిమాలో





జీ తెలుగులో ప్రసారం కానున్న డిడి రిటర్న్స్, గామి పోస్టర్

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల రెండు ఛానెళ్లు జీ తెలుగు, జీ సినిమాలు తమ ప్రేక్షకు లను అలరించడానికి మరోసారి సిద్ధమయ్యాయి. వారంవారం సరికొత్త సిని మాలతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు ఎనలేని వినోదం పంచుతున్న ఈ ఛాన ల్స్ మరోసారి బ్లాక్‌బస్టర్ సిని మాలతో ఈ వారాంతంలో అలరించేందుకు సిద్ధమయ్యాయి. జులై 20 శనివారం సా యంత్రం 6 గంటలకు జి సినిమాలో డిడి రిటర్న్స్ ( భూతాల బంగ్లా) జులై 21 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో గామి వరల్డ్ టెలివి జన్ ప్రిమియర్‌గా ప్రసారం కానున్నాయి. హారర్ కామెడి సినిమాగా ప్రేక్షకు లను అలరించిన వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఈ వారాంతంలో జీ సిని మాలు, జీ తెలుగులో ప్రసారం కానున్న డిడి రిటర్న్స్, గామి సినిమాలను చూడాలన్నారు.

# జెఎన్టీయు ఇన్‌చార్జ్ విసిగా సుదర్శన్‌రావు నియామకం



బాధ్యతలు స్వీకరిస్తున్న జెఎన్‌టియు ఇన్‌ఛార్జ్ విసి

అనంతపురం సిటీ, జులై 18 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ ఇన్‌చార్జ్ విసిగా సుదర్శన్‌రావును నియమిస్తూ ఉన్నత విద్య మండలి అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జేఎన్‌టియుఏ విసిగా కొనసాగుతున్న శ్రీనివాసరావు, ఇటీవల తన పదవికి రాజీ నామా చేశారు. దీంతో ఖాళీగా ఉన్న విసి స్థానానికి సుదర్శన్‌రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జేఎన్‌టియు రెక్టార్‌తోపాటు పలు పదవులను సుదర్శన్‌రావు చేపట్టారు. ఇన్‌చార్జ్‌గా నియమితులైన సుదర్శన్‌రావు పూర్తి స్థాయిలో విసిని నియమించే వరకు కొనసాగనున్నారు.



జెఎన్‌టియు నూతన విసి సుదర్శన్‌రావు

# మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త

జిల్లాలోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మాజీ సైనికుల సంఘం సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలను తెలియచేయాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ సైనికుల భూమి సమస్యకు సంబంధి ంచి ఇప్పటి పరిస్థితికి అనుకూలంగా ఈ ఫైలింగ్ చేయాలన్నారు. అసోసియే షన్‌లో అందరూ కలిసికట్టుగా వుండి సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్‌లోని అక్రమాలు, గృహ స్థలాలు, మాజీ సైనికుల వ్యక్తిగత సమస్యలు, గన్‌లైసెన్స్, రెన్యువల్స్, భూమి ఎన్‌ఒసిలు, తదితర సమస్య లను జిల్లా కలెక్టర్‌కు మాజీ సైనికులు తెలియచేశారు. అంతకు ముందు శాలువా కప్పి కలెక్టర్‌ను మాజీ సైనికుల సంఘం సభ్యులు సన్మా నించారు. ఈ సమావేశంలో మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు పి.విశ్వేశ్వరరావు, మాజీ సైనికులు ఎంఎస్ ప్రసాద్, ఆంజనేయులు, రమేష్ రెడ్డి, పెద్దారెడ్డి, నల్లపురెడ్డి, రాజు, నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం



పాల్గొన్న అధికారులు

# స్పూర్తి ప్రదాత..కామ్రేడ్ వి.కె.ఆదినారాయణరెడ్డి

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త బ్యూరో

స్వాతంత్ర్య సమరయోధులు కమ్యునిస్టు పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ వి.కె.ఆదినారాయణరెడ్డి స్పూర్తి ప్రదాత అని సిపిఐ జిల్లాకార్యదర్శి సి.జాఫర్, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం వికె.ఆదినారాయణరెడ్డి 27వ వర్ధంతిని పురస్కరించుకుని మహాదేవ్ నగర్‌లోని స్మారక స్తూపం వద్ద సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, మాజీ రాష్ట్ర నాయకులు కమిర్ బేగం, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, సంతోష్‌కుమార్, రాజేష్‌గౌడ్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి రామయ్య, ఎల్లుట్ల నారా యణ స్వామి, సుందర్‌రాజు, ప్రసాద్, శ్రీనివాస్, రాజు, మహిళా సమైక్య నాయకు రాలు జయలక్ష్మి, ఏఐఎస్ ఎఫ్ నగర కార్యదర్శి ఉమా మహేష్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు శ్రీనివాస్, ఆనంద్ పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

## ఎంపి విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, జులై 18 ప్రభాతవార్త

మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్‌సిపి ఎంపి విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎఈుస్స, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎమ్మార్పిఎస్ సీనియర్ నేత బిసిఆర్ దాస్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఎంపి హోదాలో ఉండి ఆ విధంగా మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్దతి కాదన్నారు. ఆయన్ను యంపి పదవి నుంచి తొలగించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మొహరం వేడుకలకు విరాళం

### - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో జరిగిన మొహరం వేడుకలకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రెడ్డి చావిడికి రూ.5వేలు, టెక్కె చావిడికి 10వేలు విరాళం అందించారు. జిల్లా కేంద్రంలోని వేణుగోపాల్ నగర్‌లో వెలిసిన షిర్డి సాయి బాబా మందిరానికి గురు పౌర్ణమి సందర్భంగా రూ.10వేలు కమిటీ సభ్యులకు విరాళంగా ఆయన అంద జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దండు శ్రీనివాసులు

## ఘనంగా ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీలో లైబ్రరీ ఓరియెంటేషన్ ప్రోగ్రాం





మాట్లాడుతున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 18 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.సి.ప్ర భాకర్‌రాజు అధ్యక్షతన లైబ్రరీ ఓరియెంటేషన్ ప్రోగ్రాం సిరి వరం ఆదినారాయణరావు ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంను ఉద్దేశి ంచి కాలేజీ ప్రెసిడెంట్, సెక్రెట రీ, పి.రమణారెడ్డి, డాక్టర్ కె.నిర్మలమ్మ, వైస్ ప్రిన్సిపాల్ దేవకి మణి మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ లైబ్రేరీ ఓరియెంటేషన్ ప్రోగ్రాంను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామనుజన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ లైబ్రేరియన్ డాక్టర్ ఎస్.లక్ష్మి, మహేష్, కిషోర్, సురేంద్ర, బాలాజీ ప్రసాద్, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి - ఎస్ఎఫ్ఐ నేతలు



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 18 ప్రభాతవార్త

.పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడు దల చేయాలని ఎస్ఎఫ్ఐ నా యకులు ఓతూరు పరమేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన అనంతపురం అర్బన్ ఎమ్మె ల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరువుకు నిలయ ంగా ఉన్న అనంతపురం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు పట్ట ణ ప్రాంతాలకు వచ్చి పట్టణాల్లో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్‌లో విద్యను అభ్యసిస్తారు. జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టల్స్‌లో 58 ఉన్నాయి. దాదాపు 8 వేల మందికిపైగా సంక్షేమ హాస్టల్స్‌లో వ్యిను అభ్యసి స్తున్నార న్నారు. ఎస్సీ, హాస్టల్స్‌లో జిల్లా వ్యాప్తంగా 51 ఉన్నాయి. ఇందులో ఇది 5వేలకుపైబడి విద్యార్థులు ఉంటున్నారు. అదే విధంగా ఎస్టీ సంక్షేమ హాస్టల్స్ జిల్లాలో 8 ఉన్నాయి. ఇందులో దాదాపు 700 మంది ఉన్నాం ున్నారు. సంక్షేమ హాస్టల్స్ అన్ని పురానత భవనాలన్నారు. వీటిలో ఉన్న విద్యార్థులకు వెంటనే కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రజిత, శివ, చందు, గణేష్, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను నిత్యం సంరక్షించుకుందాం



మొక్కలు నాటుతున్న టిడిపి నాయకులు

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

హరిత అనంత కార్యక్రమం కింద మండల పరిధిలోని సోద నపల్లి జిల్లా పరిషత్ హై స్కూ ల్‌లో టిడిపి నాయకులు మొక్క లను నాటారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. నాటిన మొక్కలను నిత్యం సం రక్షించాలని, దత్తత తీసుకున్న వారు మొక్కలకు ప్రతి నిత్యం నీరు పోసి కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అట్టె రామాంజినేయులు, పేట శివారెడ్డి, పేట ప్రతాప్‌రెడ్డి, ఏకుల ఆదినారాయణ, దాల్ వీరనారా యణ, అట్టె శ్రీనివాసులు, పేట భయన్న, స్కూల్ కమిటీ చైర్మన్ ఉపాధ్యా యులు మధు, ఈడిగ లక్ష్మయ్య, గురుమూర్తి, ఆదినారాయణ, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వం ప్రారంభం

### జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభిం చిన 5 లక్షల జీవిత భీమా, 50వేల ప్రమాద భీమాతో కూడిన జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వం గురువా రం నుంచి ప్రారంభించినట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు పేర్కొ న్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ జులై 18 నుంచి 28 వరకు 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. సభ్యత్వం కావాల నుకునేవారు క్రియాశీలక సభ్య త్వ రెన్యూవల్ కొం ుకు సంప్రదించి ఈ అవకాశాన్ని జనసేన పార్టీ కార్యకర్తల ందరూ ప్రతి ఒక్కరూ వినియోగించ ుకోవాలని ఆయన తెలిపారు. జనసేన క్రియాశీలక సభ్యత్వం కోసం ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో, నామిని ఆధార్, నగదు 500 సెల్‌ఫోన్ నెంబర్ ఉండాలని ఆయన తెలిపారు.



తోట ఓబులేసు

**Anantapuramu - Hindupur Urban Development Authority (AHUDA)**

**e- Procurement Tender Notice**

Tender Notice No.: 01/2024-25/AHUDA (2nd Call - Short Tender)

తేది:18-07-2024 అహుడా పరిధి నందు చేపట్టబోవు పనికి గాను ఆన్‌లైన్ టెండర్లను స్వీకరించబడును. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurenent.gov.in నందు చూడవచ్చును.

అంచనా విలువ : Rs.13.80 లక్షలు

Mobile no. 9381915699

Vice-Chairperson, AHUDA, Anantapuramu

## సభ్యత్వ నమోదుపై వాలెంటీర్లకు అవగాహన



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసే న పార్టీ సభ్యత్వ కార్యక్ర మాన్ని గురువారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా మండల కేంద్ర ంలోని రామ స్వామి దేవాల యంలో జనసేన వాలెంటీర్లకు సభ్యత్వ నమోదుపై అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదును లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్తంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బిందెల సాయి శంకర్, చోటా ప్రవీన్‌కుమార్, గజేంద్రనాయక్, శ్రీకాంత్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ వికె వర్ధంతి

## - వికె.ఆశయాలను కొనసాగిస్తాం అని ప్రతిన - ఆసుపత్రి ఎదుట భారీగా అన్నదానం



విలేకర్లతో మాట్లాడుతున్న వీకె రంగారెడ్డి, తిరుపతయ్య తదితరులు



జిల్లా కేంద్ర ఆసుపత్రి ఎదుట అన్నదానం చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త బ్యూరో

స్వతంత్ర సమరయోధులు ప్రముఖ కమ్యునిస్టు పార్టీ యోధులు స్వర్గీయ వికె.ఆదినారాయణరెడ్డి 27వ వర్ధంతి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్ర సర్వజన వైద్య శాల ముందు వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో కామ్రేడ్ వికె.ఆశయ సాధన కోసం నడుం కట్టాలని యువతకు పిలుపునిచ్చారు. మొదట సాయిబా బా నేషనల్ కాలేజీల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ నారాయణ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో వేల్లుసుకుపోయిన ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించాల్సిన అవసరం ఉందని నాలుగు దశాబ్దాల క్రితమే కామ్రేడ్ వికె ఆదినారాయణరెడ్డి విరోచిత పోరాటాలను నిర్వహజంచారని కొనియాడారు. జిల్లాలో కమ్యునిస్టు పార్టీకి బీజాలు వేసి ప్రముఖుల్లో కామ్రేడ్ వీకెతోపాటు ఐదు కళ్ల సదాశివన్ ఒకరన్నారు. మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పికె రంగారెడ్డి, తిరుపతయ్య, రాకెట్ల మధుసూధన్‌రెడ్డి, లీలాధర్ ప్రసాద్, నారాయణరెడ్డి తదితరులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో మారు మూల గ్రామంలో సమీకరించి సుదీర్ఘ ఆందోళనలు చేశారన్నారు. ప్రధానంగా 1989 నుంచి 94 దాకా జిల్లాలో జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి కమిటీ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జి.నాగిరెడ్డి, సిపిఎం తదితర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిపారన్నారు. అప్పటి అధికార పార్టీకి వ్యతిరేకంగా జిల్లా కలెక్టరేట్ ముందు చాలా పెద్ద సంఖ్యలో జనాన్ని సమీకరించి బహిరంగ సభ నిర్వహించారన్నారు. సభకు అప్పటి తెలుగుదేశం అధినేత ప్రధాన ప్రతిపక్ష నేత ఎన్టీ రామారావుతోపాటు సిపిఐ రాష్ట్ర నేతలు గిరి ప్రసాద్, పువ్వాడ నాగేశ్వరరావు సిపిఎం నేతలు ఓబులుతోపాటు ఇతర వామపక్ష పార్టీలు ప్రజాతంత్ర వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు పెద్ద ఎత్తున కదిలి వచ్చాయన్నారు. ప్రజా స్వామ్య పరిరక్షణలో కమ్యునిస్టు ఉద్యమం బలోపేతంలో రాయలసీ మకు కృష్ణ జలాలని తరలించాలని చేసిన పోరాటంలో వి.కె.ఆది నారాయణరెడ్డి చేసిన రాజీ లేని పోరాటాలు మరువలేనివని, నేటి యువత స్పూర్తిగా తీసుకుని ముందుకు అడుగులు వేయాల్సిన అవ సరం ఉందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా నేతలు వికె.రంగారెడ్డి, తిరుపతయ్య, రాకెట్ల మధు సూధన్‌రెడ్డి, రిటైర్డ్ డెప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, యు.రామచంద్రారెడ్డి, జి.నారాయణరెడ్డి, సాధన గిరి, బి.రామ్మోహన్, పథకమూరి, లీలాధర్ ప్రసాద్, కుళ్లాయప్ప, చంద్రమోహన్‌రెడ్డి, ఎస్కే యూనివర్సిటీ ఎగ్జామి నేషన్స్ ఇన్‌చార్జ్ ఎం. సూర్య నారాయణ, ఆర్యవైశ్య సంఘం రా ష్ట్ర నాయకు లు తిరువీధుల జగదీష్, ఆర్.యం.పి.వైద్యులు డాక్టర్ ఎశ్రీనివాసరెడ్డి, నీటితో పారుదల శ్రాఖ రిటైర్డ్ ఉద్యోగి సదాశివన్, సిపిఐ నేత పెద్దవడుగూరు సూర్య నారాయణరెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకురాలు ఖమర్‌భేగం, సీనియర్ జర్న లిస్టులు రాచమల్లు భోగేశ్వరరెడ్డి, తలారి రామాంజినేయులు, పి.నాగ రాజు, రేపటి రామాంజినేయులు, డి.కుళ్లాయప్ప, న్యాయవాది సత్య నారా యణ రెడ్డి, జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు పెనకలపాటి అజయ్‌కు మార్, గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల అధినేత వాణి, మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్ పి.షేకన్నతోపాటు అనేక మంది మాజీ సైనిక ఉద్యోగులు, నగర ప్రముఖులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చ నాయకత్వానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## - ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్



అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 2020-21 రైతు ఉద్య మం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం దేశ వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా అనంతపురం ఎంపి అబికా లక్ష్మీనారా యణకు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు ఉద్యమం హామీలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నాన్చుడు షధోరణి ప్రభుత్వాలకు మంచిది కాద న్నారు. అనేక రకాల వ్యవసాయ కూలీల కొరకు డిమాండ్స్‌ని పొందుపరిచి ఉండాలని ఆ డిమాండ్లన్నింటినీ పరిష్కరించే దిశగా ఎంపిలు పార్లమెంట్ మంత్రుల వద్ద చర్చించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రామ కృష్ణ, కోశాధికారి రాయుడు, రైతు సంఘం వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖ ర్‌రెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాయుడు, నాయ కులు వెంకటరాముడు పాల్గొన్నారు.

# నారాయణ పురం పంచాయితీని కార్పోరేషన్‌లో విలీనం చేస్తాం

## - స్మార్ట్ సిటీలో భాగంగా ఆదర్శంగా తీర్చి దిద్దుతాం - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



పీర్ల మకాన్ ప్రారంభిస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు

అనంతపురం అర్బన్, జులై 18 ప్రభాతవార్త

నారాయణపురం పంచాయి తీని, అనంతపురం కార్పోరేష న్‌లో విలీనం చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నారాయణపురం పంచాయితీలోని ఎఎస్ఆర్ నగర్‌లో జరిగిన పీర్ల మకాన్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎంపి అంకా లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఎమ్మెల్యే, ఎంపి, వరున్‌కు ఘన స్వాగతం పలి కారు. వారిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణపురం చరిత్రలో ఎన్నడూ లేనంత మెజార్టీ తనకు ఇచ్చారని, మీ రుణం ఎప్పటికీ తీర్చు కోలేనన్నారు. ఖచ్చితంగా ఈ పంచాయితీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, వాటిని కచ్చితంగా పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలకు ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు ఆది నారాయణ, రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర బిసి సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు దండు శ్రీనివాసులు ఈశ్వర్, రమణ, లాల్ స్వామి, బళ్లారి అనిల్, బళ్లారి సుధాకర్, రాయచూరు వెంకటేష్, మునీంద్ర, వెంకట రాముడు, జయప్రకాస్ యాదవ్, వడ్డేహరి కుమార్, వెంకటలక్ష్మి, వరాలమ్మ, రామచంద్ర, తిరుపతయ్య, ఈశ్వరయ్య, రమణ, దండు జగదీష్, గణేష్, తెలుగుదేశ, జనసేన నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం.. మర్యాద పూర్వకంగా కలిసిన పోలీసు అధికారులు



నూతన ఎస్పీకి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు గురువారం మార్యద పూర్వకంగా కలిశారు. అదనపు ఎస్పీలు ఆర్.విజయ్ భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణలు నూతన ఎస్పీకు పుష్పగుచ్ఛం అంద జేసి జిల్లా పోలీసు కార్యాలయం వద్ద స్వాగతించారు. బాధ్యతల స్వీకరణ అనంతపురం డిఎస్పీలు టివి.ప్రతాప్, బి.శ్రీనివాసులు, శివభాస్క ర్‌రెడ్డి, జనార్ధన్‌నాయుడు, బి.వి.శివారెడ్డి, ఏఆర్ డిఎస్పీ మునిరాజ, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ.శంకర్, సిఐలు ఇందిర, షేక్ జాకీర్, రెడ్డెప్ప, క్రాంతి కుమార్, ధరణికిషోర్, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఇస్మాయిల్, వెంక టేష్ నాయక్, రామకృష్ణరెడ్డి, దేవానంద్, నరేంద్రరెడ్డి, మునిస్వామి, సంజీ వులు, వెంకటరామిరెడ్డి శ్రీధర్, హరినాథ్, నాగరాజు, ఆర్ఐలు రాముడు, మధు, ఆర్ఎస్ఐలు జాఫర్, వెంకటేశ్వర్లు, స్వామినాయక్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధ న్‌రెడ్డి, ఎస్పీ సిసి ఆంజినేయ ప్రసాద్ సూపరింటెండెంట్లు, గోపికృష్ణ, ప్రసాద్, సావిత్రమ్మ, శివ, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

### అనంతపురం రేంజ్ డిఐజిని మార్యద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



అనంతపురం రేంజ్ డిఐజికి పూల మొక్కను అందజేస్తున్న జిల్లా ఎస్పీ

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం రేంజ్ డిఐజి డా.సిమోషిని జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ గురువారం మధ్యా పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతపురం ఎస్పీ రేంజ్ కార్యాలయంకు వెళ్లారు. డిఐజిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

### గూగూడు కుళ్లాయిస్వామి ఉత్సవాలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 102వ గూగూడు కుళ్లాయిస్వామి ఉత్సవాలు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గూగూడు కుళ్లాయిస్వామి ఉత్సవాలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకు ండా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్‌కు, పోలీస్ సిబ్బందికి, ఆర్డీఓకు దేవాదాయ శాఖ అధికారులకు , ఇతర శాఖల అధికారులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. వచ్చే సంవత్సరం కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలకు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తదులకు, స్థానికులకు మరింత మెరుగైన సౌకర్యాలు, ఏర్పాట్లు చేస్తామని ఆమె తెలిపారు.

### సకాలంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయండి -సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్



మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి, జులై 18, ప్రభాతవార్త

మండల స్థాయి గోడౌన్‌ల ద్వారాచౌకధాన్య దుకాణాలకు నిత్యవ సర సరుకులను ఈ నెల 30 లోగా ఖచ్చితంగా చేరాలని, కాల వ్యవధి లోనే సకాలంలో అర్హులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా జరగాలని సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ నందు పౌరసరఫరాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సంయుక్త కలెక్టర్ నిత్యవసర సరుకుల పంపిణీకి సంబంధించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలోతాను కూడా పర్యటించడం జరుగుతుందని, పౌరసరఫ రాల కు సంబంధించిలోటు పాట్లు లేకుండా బాధ్యతా యుతంగా విధులు నిర్వరించాలని సూచించారు. అన్ని మండల గోదాముల్లో సరుకుల నాణ్యత పాటించాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. స్టాక్ పాయింట్‌ల వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల బియ్యానికి బదులుగా కార్డు దారులందరికీ 1 కిలో జొన్నలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయా గోడౌన్‌లను సిఎస్‌డిటిలు కూడాతనిఖీ చేయాలని, ప్రభుత్వ నిబ ంధనల మేరకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా మండల కేంద్రంలో కందిపప్పు, రెండు రకాల బియ్యం, సబ్సిడీ ధరలతో అమ్మకాలు జరుగుతన్నట్లు సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణారెడ్డి, పౌరసరఫరాల మేనేజర్ అశ్వర్థనారాయణ, నాయక్, సిఎస్‌డిటిలు, ఇంచార్జ్ ఎంఎల్ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను మర్యా పూర్వకంగా కలిసిన ఎస్పీ



కలెక్టర్‌కు పూల మొక్కను అందజేస్తున్న జిల్లా ఎస్పీ

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతపురం ఎస్పీ కలెక్టర్ కార్యాలయంలకు వెళ్లారు. కలెక్టర్‌ని కలిసి మొక్కను అందజేశారు.

# మాటలు కాదు.. చేతల్లో దిగిన ఎమ్మెల్యే దగ్గు పాటి

## - వైసీపీ హయాంలో అవినీతిపై జాయింట్‌కలెక్టర్‌తో విచారణ



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, జులై 18 ప్రభాతవార్త

అధికారంలోకి వస్తే.. అది చేస్తాం.. ఇది చేస్తాం అనే మాటలు చాలా మంది చెబుతుంటారు. కానీ చేతల్లో చూపించేవారు కొందరే ఉంటారు. ప్రస్తుతం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన నెలన్నరలోపే దీర్ఘకాలిక సమస్యలకు, అవినీతికి చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ని కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా పదేళ్లుగా నగర ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఎన్టీఆర్ మార్గ్ స్థల వివాదానికి పరిష్కారం చూపే ప్రయత్నం చేశారు. కేవలం 50 సెంట్ల భూమి విషయంలో పదేళ్లుగా రోడ్డు నిరుపయోగంగా మారిందని వివరించారు. ఇందుకు సంబంధించి పరిహారం ఇస్తే.. నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని చెప్పారు. దీనిపై క లెక్టర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వైసీపీ హయాంలో జరిగిన కబ్జాలు, అవినీతి గురించి కలెక్టర్ దృష్టికి కొన్ని అంశాలు తీసుకొచ్చారు. ముఖ్యంగా 7 ఎకరాలు ఉండాల్సిన సెంట్రల్ పార్క్ స్థలం ఇప్పుడు మూడున్నర ఎకరాలు మాత్రమే ఉందని, మిగిలిన భూమి అంతా వైసీపీ నాయకులు కబ్జా చేశారని, వెంటనే ఆ ఆక్రమణలు తొలగించాలని కోరారు. అలాగే ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్‌లో వైసీపీ కార్పోరేటర్లు చేసిన ఆరోపణల మీద విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో డంపింగ్‌యార్డులో చెత్త ప్యూరిఫజకేషన్ కోసం 23 కోట్ల రూపాయల అవినీతి, కోటి 60 లక్షలతో కొన్న పని ముట్లు వివాదం, 80 లోలతో కొనుగోలు చేసి వరి ట్రకల్ ట్రిస్ అవినీతి, అవెన్యూ ప్లాంటేషన్ బిల్లులు, అక్రమంగా వసూలు చేస్తున్న గుత్తలు, అశోక్ నగర్ బ్రిడ్జి ఎత్తు తగ్గించిన అంశాల గురించి కలెక్టర్‌కు వివరించారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ చేయించాలని ఆయన కోరారు. దీనిపై కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారు. జాయింట్ కలెక్టర్ చేత సమగ్రంగా విచారణ చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతి లెక్కలన్నీ బయటకు తీస్తామన్నారు. అనంతపురం మున్సిపాలిటీ పేరు చెబితే.. అవినీతి అనే పదం ముందుగా వినిపిస్తోందని, ఈ మచ్చ తొలగించేలా చర్య లు తీసుకుంటామన్నారు. త్వరలో ఎన్టీఆర్ మార్గ్‌లో వాహనాలు రాక పోకలు ప్రారంభ మవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యు వత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు బిసి సంఘం రాష్ట్ర నాయ కులు జోగి రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# .సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకోవాలి - ఎమ్మెల్యే రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు



సమావేశానికి హాజరైన అధికారులు, సర్పంచులు

మడకశిర టౌన్, జులై 18 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతోపాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, అధికారులు హాజరయ్యారు. సమావేశంలో విద్య, వ్యవసాయం, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన అధికారులు ఎజెండాలో చేర్చిన అంశాలపై చర్చించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోకూడదు. వ్యవసాయం, ఉద్యాన గ్రామాల్లో ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను వేరుశనగ సంప్ర దాయ పంటల సాగుచేసి నష్టపోతున్నారు. 90 శాతం రాయితీతో ప్రత్యా మ్నాయ విత్తనాలు ఇస్తున్నారు. సెరికల్చర్ రాష్ట్రంలో నెంబర్ 1గా ఉన్న ఈ పంటను గుర్తింపు రావాలి. 20వేల ఎకరాలు లక్ష్యంగా పెట్టుకోవాలి, రాయితీ, బకాయిలు ఉంటే దీనిపై సంబంధిత మంత్రితో మాట్లాడతాము. వక్క పంటలో అంతర్ పంటలు సాగు చేసే విధంగా చూడాలని ఆయన సూచించారు. ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రతి పల్లెలకు రోడ్ల సౌకర్యం ఉందా లేదా ప్రతి సమావేశానికి నామ మాత్రంగా వస్తే సరిపోదన్నారు. ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జేజేఎం పనులు 2020లో మంజూరు అయితే 2024కు అయిన పూర్తి కాలేదన్నారు. సర్పంచులు సహకరిస్తే చేయండి, లేకపోతే పంచాయితీ కార్యదర్శిలతో చేయించండి అని ఆయన పేర్కొన్నారు. అల్పా విద్యుత్ సమస్య ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎస్‌సితో మాట్లా డాను. బకాయిలు ఉన్న వెయ్యి విద్యుత్ కనెక్షన్లు, 475 ట్రాన్స్ ఫార్మర్లు బాధ్యతగా వ్యవహరించి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా నన్నారు. ఉపాధిహామీ పథకం 9,151 పని చేయకుండానే కూలీ సంఖ్యను పెంచాలన్నారు. పనిదినాలు తప్పనిసరిగా కూలీ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రాక్షస పాలన కొనసాగుతోంది

## -వినుకొండలో పార్టీ యువజన నాయకుడి హత్య కిరాతకం

## -వైఎస్సార్‌సీపీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని అధికారంలోకి వచ్చిన రోజు నుండే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వాపోయారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. పుంగనూరులో మాజీ పార్లమెంటు సభ్యుడు రెడ్డప్పను పరామర్శించడానికి పార్లమెంటు సభ్యుడు మిధున్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లగా ఎంపీ, మాజీ ఎంపీలపై టీడీపీ మూకలు దాడి చేయడం హేయమైన చర్యన్నారు. వినుకొండలో పట్టపగలే రోడ్డు మీద వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు రషీద్‌ను అతి కిరా తకంగా చంపడం దారుణమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై రోజూ అనేక దాడులు జరుగుతున్నాయని రాష్ట్రంలో శాంతి భద్రతలు కనబ డటం లేదన్నారు. పోలీసులు నిష్పక్ష పాతంగా వ్యవహరించి వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు చేసిన వారిపై కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షిం చాలని వై.విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రారంభమైన జనసేన క్రియాశీలక సభ్యత్వనమోదు

## - ఒకే వేదికపై జనసేన ముఖ్యనాయకులు



జనసేన సభ్యత్వనమోదు ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 18 ప్రభాతవార్త

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం కోలాహలంగా ప్రారంభమైంది. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో వున్న జనసేన పార్టీ కార్యాలయానికి జిల్లా కేంద్రానికి చెందిన ముఖ్య నాయకులు ఒకే వేదికపై వచ్చి క్రియాశీలక సభ్యత్వం గురించి దాని ఆవశ్యకత గురించి జనసేన కార్యకర్తలు దిశా నిర్దేశం చేశారు. నాయకు లందరూ ఒకే చోట చేరడంతో కార్యకర్తల్లో సైతం ఉత్సాహం నెలకొంది. రాష్ట్రంలో అధికార పార్టీతో జతకట్టడంతో జనసేన క్రియాశీలక సభ్యత్వంపై రాష్ట్ర నాయకత్వంతో పాటు జిల్లా నాయకత్వం కూడా బోలెడంత ఆవలు పెట్టుకుంది. అనంతపురం జిల్లాలో ప్రస్తుతం 18 వేల పైచిలుకు క్రియాశీకల సభ్యత్వాలు వున్నాయని, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ పేర్కొన్నారు. గత ఏడాది 4 వేల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలు చేసి రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచామని ఈ ఏడాది మరింత ఉత్సాహంగా పనిచేసి అత్యధిక క్రియాశీలక సభ్యత్వాలు చేసిన జిల్లాగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిసి వరుణ్ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీని వీడి జనసేనలోకి చేరిన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతికి తొలి క్రియాశీలక సభ్యత్వాన్ని ఇచ్చి నమోదును లాంఛనంగా ప్రారంభించారు. సభ్యత్వం పొందిన జనసేన పార్టీ కార్యకర్తలకు పార్టీ భరోసాగా ఉచిత బీమా అందుతుందని నాయకులు పేర్కొన్నారు. ఇతర పార్టీలకు ఆదర్శంగా ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించిన జనసేన పార్టీలోకి క్రియాశీలక సభ్యులుగా చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రతి మండలానికి 4 నుండి 5 మంది వాలంటీర్లను నియ మించి వారి ద్వారా క్రియాశీలక సభ్యుల చేరికను ప్రోత్సహించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధా న కార్యదర్శి భవాని రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ రీజనల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, అంకె ఈశ్వరయ్య, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు ము రళీకృష్ణ, కాయగూరల లక్ష్మీపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, సంజీవరాయుడు, కిరణ్‌కు మార్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, నగర ప్రధాన కార్య దర్శులు మేదర వెంకటేష్, రొళ్ల భాస్కర్, కమటం వెంకటనారాయణ, హిమామ్ హుస్సేన్, చోటు, దరాజ్‌బాష, నగర కార్యదర్శులు కుమ్మర ముర ళి, లాల్ స్వామి, రాజేష్‌ఖన్నా, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల ప్రసాద్, కాశీం, కార్యక్రమాల కమిటీ సభ్యులు రమణ, సంతోష్, మధు, వీర మహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, విజయలక్ష్మి, నాయకులు వెన్నెల కృష్ణ, చైతన్యకృష్ణ, బండమీదపల్లి గోపాల్, ఎంవి శ్రీనివాస్, దంపెట్ల శివ, హిద్దూ, సల్మాన్, రమణ, శ్రీప్రసాద్, గోవర్ధన్, విజయ్‌రాయల్, చిన్న, నవీన్‌కుమార్, నౌషద్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి డబ్బు దాహానికి కొన్ని వేల మంది ప్రజలు జీవనోపాధి కోల్పోయారు

## - గత వైసీపీ ప్రభుత్వంలో భూములు అక్రమంగా వైసిపి పార్టీ నాయకులు అప్పనంగా దోచేశారు - ఎమ్మెల్యే ఎంఎస్.రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, జులై 18 ప్రభాతవార్త

గత వైసీపీ ప్రభుత్వం భూములు అక్రమంగా వైసీపీ పార్టీ నాయకులు అప్పటి ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేశారని ఆయన మండి పడ్డారు. దాదాపు 35 కోట్ల రూపాయలు విలువ చేసేటువంటి భూములను ఇంటి స్థలాల నెపంతో పదివేల ఎకరాలను ఇసుక దందాలో పదివేల కోట్ల రూపాయలను ఇలా ప్రతి జిల్లాలో కూడా అన్యాక్రాంతంగా వేల కోట్ల రూపాయలు విలువ చేసే భూములను అన్యాక్రాంతం చేయడం జరిగిందన్నారు. ఒంగోలులో దాదాపు 100 కోట్ల రూపాయలు, విశాఖపట్నంలో ఐదు వేల కోట లరూపాయలు ప్రతి జిల్లాను అన్యాక్రాంతం దోపిడి చేసిన భూములను ప్రభుత్వ సొమ్మును వెనక్కి తెప్పించే విధంగా ప్రభుత్వం ద్వారా చర్యలుచేపడుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంతమైన అప్పటి ప్రభుత్వ పెద్దల చేతులతో దోపిడికి గురైన ప్రజల భూములను కాపాడుకోవడానికి ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇసుక పాలసీని మార్చి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను రోడ్డు మీదకు లాగిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భవన నిర్మాణ కార్మికులను దృష్టిలో పెట్టుకుని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫ్రీ ఇసుక పాలసిని తీసుకురావడం జరిగిందన్నారు. జగన్‌రెడ్డి బినామీలకి రాష్ట్ర వ్యాప్తంగా గుత్తాదిపత్యాన్ని ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకి ప్రజలకి కరువయ్యే విధంగా నిర్మాణాలు ఆగిపోయే విధంగాకుట్ర చేయడం కేవలం జగన్ రెడ్డి డబ్బు దాహానికి కొన్ని వేల మంది ప్రజలు జీవనోపాధి కోల్పోవడం జరిగిందన్నారు. దాదాపు 12వే ల ఎకరాల భూములను దళితుల నుంచి లాక్కో వడం జరిగిందన్నారు. ఎంపి విజయాసయిరెడ్డి పెద్దల సభలో ఈ లుచ్ఛా పనులు ఏంటని నీవు చేసిన లుచ్ఛా పనులను మీడియా ద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్లిన జర్నలి స్టులపై నీ నోటికి ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడటం సరికాదని నోరు అదుపు లో పెట్టుకోవాలని 4వ పిల్లర్ అయినటువంటి జర్నలిస్టులపైన మీ ప్రతాపం చూపడం సరికాదని పద్ధతి మార్చుకోవాలని ఆయన మండి పడ్డారు. గురు వారం ఆయన ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే ఎంఎస్. రాజు విలేకర్ల సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. గౌరవ ప్రదమైన రాజ్యసభ పదవిలో ఉండి మీరు పదవికి మచ్చ తెచ్చే విధంగా మానవ జాతికే ముప్పు కలిగించే, పనికి మాలిన, లుచ్ఛా పనులకు పాల్పడ్డ మేంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మాజీ సర్పంచు చంద్రప్ప, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.